# ఆత్మసంబంధమైన మనస్సు కలిగియుంటూ & లోక సంబంధంగా వివేకముగా యుండుట

ఆషిష్ రాయ్‌చూర్

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | పరిచయం | 1 |
| 2. | క్రైస్తవ జీవితంలోని ఒత్తిడి | 3 |
| 3. | తప్పుడు నిర్ణయాలు, పొరపాట్లు మరియు వాటి పరిణామాలు | 5 |
| 4. | కాబట్టి వివేకము కలిగియుండుడి | 7 |
| 5. | ఆత్మీయమే అయినప్పటికీ అభ్యాసపూర్వకమైనది | 8 |
| 6. | జ్ఞానము - మన రక్షణ కవచం | 10 |
| 7. | దేవుని దయాళుత్వం | 12 |

# 1
# పరిచయం

దేవుని ప్రేమించువారికి మరియు ఆయన కార్యముల నిమిత్తం పిలువబడిన వారికి సమస్తమును సమకూడి మేలుకొరకై జరుగుచున్నవని మనకు తెలుసు. అయితే సరియైన సంసిద్ధత లేమి వలన ఉత్పన్నమయ్యే వివిధ నాశనములు, సోమరితనం వలన కలిగే భయంకర పరిణామములు, ఒక క్రమము పద్ధతిలేని నిర్ణయాలు, బుద్ధిహీనమైన పనులు, తప్పుడు నిర్ణయాలు సంగతేమిటి? క్రైస్తవుల స్వంత క్రియల మూలముగా సంభవించే విషయాల సంగతేమిటి? ఆత్మ సంబంధమైన మనస్సు కలిగియుండి కాని ఈ జీవిత వ్యవహారములలో తన్నుతాను వివేకవంతుడ్ని చేసుకొనుటను నిర్లక్ష్యము చేసుకొనిన క్రైస్తవుని సంగతేమిటి? ఒక క్రైస్తవుడు బాధ్యతారహితంగా ప్రవర్తించుట బట్టి సంభవించే విషయాల మాటేమిటి? దేవుడు వీటన్నిటిని సంభవింపజేస్తున్నాడా?

అనేకమంది క్రైస్తవులు ఇబ్బందులు పడుటను మరియు ఇంచుమించు తప్పింప వీలుకాని ఒత్తిడల మధ్యలో చిక్కుపడుటను మనము చూస్తాము. క్రైస్తవులు ప్రయోజనము నొంది మరియు బలపడు నిమిత్తము దేవుడు తన ప్రజలను శ్రమల గుండా ప్రయాణింపజేసి వాటిని ఎదుర్కొనజేయునని మన వేదాంత శాస్త్రము వివరిస్తున్నది. అలాగయితే శ్రమలు మరియు ఇబ్బందుల యొక్క అనుభవాలన్నీ దేవుడు ఏర్పాటుచేసినవేనా ?

మనము కాస్త నిదానముగా ఈ విషయాలను పరిశీలించినట్లయితే, కొన్నిసార్లు మనం ఉన్న సంకట స్థితిలోనికి మనల్ని నడిపించిన కోర్కెలను మరియు నిస్సందేహముగా తీసుకున్న నిర్ణయాలను మనము గుర్తించగల్గుతాం. మన చేసిన తప్పుడు నిర్ణయాలు అవి ఏ రూపంలోనైనా ఉండవచ్చును – అయితే మనం ఎదుర్కొనే విపత్తుకు అవే కారణం. మన అనుభవాలన్నిటినీ ఆత్మీయమైనవిగా చిత్రీకరించి అట్టి శ్రమలకు దేవునిని బాధ్యుడిగా చేయదగునా? పరిపూర్ణులు కాని మనమందరం తప్పులు చేయడం అనేది వాస్తవమే. మనము మొదటిసారి ఎదుర్కొనిన పరిస్థితిలో చేసిన తప్పుడు తీర్పులు, బహుశా తీవ్రమైన పరిణామాలను కలిగియుండేవేమో. దేవుడు మన కొరకు కలిగియున్న ప్రణాళికల్ని మన తప్పుడు కోర్కెలెలా ప్రభావితం చేస్తాయి? మన తప్పిదాలు ఓటమికి గురిచేస్తాయా, మన వ్యక్తిత్వాన్ని మార్చివేస్తాయా, లేక ఇంకే విధముగానైనా దేవుని ఉన్నతమైన మరియు ఉత్తమమైన విషయాలతో మన జీవితాలు

నింపబడకుండా అడ్డుపడతాయా? మన క్రైస్తవ విశ్వాసము యొక్క వాస్తవిక అభ్యాసము పట్ల మనల్ని మేల్కొన చేయుటయే ఈ పుస్తకం యొక్క ఉద్దేశం. మన జీవితాల కొరకైన దేవుని ప్రణాళికను నెరవేర్చుటలో ఇమిడియున్న మన గురితర బాధ్యతను మనకు తెలియజేయుటకే ఇది ఉద్దేశించబడింది. మన క్రియలన్నిటినీ ఆత్మీయమైనవిగా చిత్రీకరించుట ఆపి వాటికి మనము బాధ్యత వహించవలసిన వారమని తలంచుటకు ఇదొక పిలుపు. ఈ జీవిత వ్యవహారములలో "వివేకవంతు"లగుటకై ఇదొక హెచ్చరిక.

> కొన్నిసార్లు మనం ఉన్న సంకట స్థితిలోనికి మనల్ని నడిపించిన కోర్కెలను మరియు నిస్సందేహముగా తీసుకున్న నిర్ణయాలను మనము గుర్తించగల్గుతాం.

# 2
# క్రైస్తవ జీవితములోని ఒత్తిడి

**“మీరు క్రీస్తుతో కూడా లేపబడిన వారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు, దేవుని కుడిపార్శ్వమున కూర్చుండి యున్నాడు. పైనున్న వాటిమీదనే గాని భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి” (కొలొస్సి 3:1,2).**

దేవుని రాజ్యమునకు పూర్తి విరుద్ధమైన వేరొక రాజ్య ప్రజల మధ్య జీవనం సాగిస్తూ మొదట “దేవుని రాజ్యమును వెదకుటకు” క్రైస్తవులు ప్రయత్నిస్తుండగా, క్రైస్తవుల జీవితం ఓ నిరంతర ఒత్తిడికి గురి అయినట్లు కనిపిస్తుంది. మనమిక్కడ భూమిపై ఉన్నాము కాని పరలోక సంబంధమైన ఆ పై విషయాలను మనము వెదకవలసిన వారమైయున్నాము. భూమిపై జీవితం దానితో పాటు, భవిష్యత్తును కట్టుకొనుట “మనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకొనుట”, లక్ష్యాన్ని సాధించడం, ఎన్నో ఆహ్లాదకరమైన వాటిని సమకూర్చుటనే గొప్ప బాధ్యతను తీసుకువస్తుంది. అయితే ఇంచుమించు యెడతెగని ఈ జీవన వ్యాపారము మధ్యన మన మనస్సును – మన ఇష్టాలను, మన ఆసక్తిని, మన కోర్కెలను, మన ఆశయాలను – పైనున్న వాటిమీదే పెట్టాలని మనము హెచ్చరించబడ్డాము ! ఒక వ్యక్తి యొక్క హావభావాలను, మానసిక, ఆత్మీయ సామర్థ్యలను విశాలపరచగలిగే నిజమైన సవాలేదైనా ఉన్నట్లయితే, అది మన మనస్సును పైనున్న వాటిమీద పెట్టుటయే అన్నట్లు కనబడుచున్నది. అయితే మనము నెరవేర్చలేని విషయాలతో దేవుడు మనల్ని సవాలు చేయడు. ఇది మనకు అందుబాటులో ఉన్నదని ఆయనకు తెలుసు కాబట్టే ఆయన మనకు ఈ ఆజ్ఞ ఇచ్చాడు – దీని నెరవేర్పు – ఆయన అనుగ్రహించే బలమును బట్టి ఇది జరుగుతుంది తప్ప మనల్ని మనం ఇతరుల నుండి పూర్తిగా వేరుచేసుకొనుట ద్వారా కాదు. ఈ ఆజ్ఞతో మన జీవితాలను క్రమబద్ధీకరించుకొనుట అనునది దానితో పాటు “ఒత్తిడిలను” తీసుకు వస్తుందని, “వాస్తవిక” లోకంలో పనిచేయుచున్న పరిణితి చెందిన ప్రతీ క్రైస్తవుడు తప్పక గమనించాలి.

రెండు విభిన్న దిశలవైపుకు ‘లాగబడే’ అనుభూతిని క్రైస్తవుడు అనుదిన బ్రదుకులో పలు ‘అంశాలలో’ ఎదుర్కొంటాడు. ఉదాహరణకు, సఫలము యొక్క నిజమైన ప్రామాణికతలు ఏవి? ఒక వ్యక్తి తండ్రి చిత్తమును జరిగించుచున్నాడా లేదా అను దానిని బట్టి దేవుని రాజ్యములో సఫలీకృతము నిర్ధారించబడుచుండగా,

సాధించిన విజయాలు మరియు ఆర్జించిన సంపదలనే తాత్కాలిక ప్రామాణికతలచే సఫలీకృతం కొలువబడుతుంది. లోకంలో విజయాలు సాధించడం మరియు సంపదలను ఆర్జించుటలో తప్పు లేదుగాని – “తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును” (మత్తయి 16:25) అను దేవుని ఉన్నత పిలుపు మనల్ని పిలుచుచున్నది. కాబట్టి, సఫలము యొక్క లౌకిక ప్రమాణికతలలో అభివృద్ధి చెందుటకు దోహదపడే మార్గమునా లేక క్రీస్తునందున్న దేవుని ఉన్నత పిలుపును నెరవేర్చే దిశగా ఓ వ్యక్తిని ముందుకు నడిపించే మార్గమును ఎన్నుకోవాలా అనే అంశాలను క్రైస్తవుడు చేరుకొనుచుండగా అతడొక నిరంతర ఒత్తిడిని ఎదుర్కొంటాడు.

అనేకమైన ఈ ‘వివాద పరిస్థితులకు’ తోడు, క్రైస్తవుడు తన ఇహలోక యాత్ర ప్రయాణంలో ఈ లోకంతో మరియు అపవాదితో పోరాడాలి. “అన్యాయస్థుడైన ఆ గృహనిర్వాహకుడు యుక్తిగా నడుచుకొనెనని వాని యజమానుడు వాని మెచ్చుకొనెను. వెలుగు సంబంధులకంటె ఈ లోకసంబంధులు తమ తరమును బట్టి చూడగా యుక్తిపరులైయున్నారు” (లూకా 16:8) అని ప్రభువైన యేసే చెప్పెను. అయితే పరిస్థితి ఇలా ఉండకూడదు. కాని, ప్రత్యేకముగా వెలుగు కుమారులకు తండ్రి అందుబాటులో ఉంచిన జ్ఞానము వలనైన దైవిక సదుపాయములపై పట్టు సాధించుటలో వారు విఫలము చెందినప్పుడు పరిస్థితులు అట్టి రీతిగనే ఉంటాయి. క్రైస్తవుడు వాటిని గ్రహించి, వాటితో పనిచేసి మరియు అనుదిన జీవన వ్యవహారములలో పలు విషయాలలో “ఈ లోక కుమారులతో” పోటిపడుటను నేర్చుకోవాలి. అయితే, శత్రువు యొక్క పన్నాగముల యొక్క గురి కూడా క్రైస్తవుడే. దేవుని ఉన్నత మరియు శ్రేష్ఠమైన ఆశీర్వాదములను పొందకుండా క్రైస్తవుడ్ని తప్పుదారి పట్టించే ప్రయత్నంలో అతడిని శోధనలకు మరియు శ్రమలకు గురిచేసి ఆనందించే అపవాది ఒకడున్నాడు.

## 3

> రెండు విభిన్న దిశలవైపుకు ‘లాగబడే’ అనుభూతిని క్రైస్తవుడు అనుదిన బ్రదుకులో పలు ‘అంశాలలో’ ఎదుర్కొంటాడు.

# తప్పుడు నిర్ణయాలు, పొరపాట్లు మరియు వాటి పరిణామాలు

**"మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛల బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంట కోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును".** (గలతీ 6:7,8)

ఇటువంటి మరియు ఇతర ఆందోళనల మధ్యనున్న క్రైస్తవునికి లోకపరమైన ఒత్తిడిలు మరియు అపవాది యొక్క శోధనలు తోడవుచున్నవి; కనుక క్రైస్తవుడు పొరపాట్లు చేసే అవకాశము కనిపించుచున్నది. మనము కొన్నిసార్లు తప్పుడు ఎంపికలు చేస్తాం మరియు చెడు నిర్ణయాలు తీసుకుంటాము అని చెప్పడం ఇంచుమించు నిరాశావాదముగాను మరియు నిరుత్సాహకరముగా కనిపించినప్పటికి ఇది నిజం. జీవిత భాగస్వామిని ఎంచుకొనే పరిస్థితి ఎదురైనప్పుడు రాజీపడిపోయిన అనేకమైన విశ్వాసులను గూర్చి ఆలోచించండి. విద్య, ఉద్యోగం, నివాస స్థలం, అలవాట్లు, స్నేహితులు, ఆర్థిక వ్యవహారాలు మరియు ఇటువంటి ఇతర విషయాలలో చేసే పలు నిర్ణయాలను గూర్చి ఆలోచించండి. ఒకడు తన పరలోక పిలుపును వెంబడించుటకు ముందుకు కొనసాగుచుండగా విషయాలు మరింత తీవ్రతను సంతరించుకుంటాయి. ఎందుకనగా – ఎక్కడ, ఎప్పుడు, ఏమిటి మరియు ఏలా అనే నిర్ణయాలు ఒకని జీవితంలోని ప్రతి అంశాన్ని క్రమబద్ధీకరిస్తాయి – అలాగే ఇక్కడ భూమిపై, దేవుని రాజ్యము మీద దాని ప్రభావాన్ని చూపిస్తుంది.

మనం తీసుకునే నిర్ణయాలన్నీ పరిణామాలను కలిగియున్నాయి. మనలో కొందరు పరిస్థితి యొక్క తీవ్రతను గమనించలేదు. మన దేవుడు కృపామయుడని యెరిగి, మనము తెలిసో లేక తెలియకో కృపను 'అవకాశము'గా తీసుకుంటాము. అవును, దేవుని రాజ్యములోని సమస్తమూ కృప ద్వారానే ఉన్నప్పటికీ దేవుడు కొన్ని బాధ్యతలను మనపై ఉంచాడు. మనకు బోధింపబడిన సత్యాలను అనుసరించి బ్రదుకుట మన బాధ్యత. మనము ఏమి చేస్తున్నప్పటికీ దానిలో శ్రద్ధతో పనిచేయుట మరియు సోమరితనాన్ని విడచిపెట్టుట మన బాధ్యతయై యున్నది. మన శరీరాన్ని సిలువవేసి, లోకము యొక్క మరియు అపవాది యొక్క శోధనలను ఎదిరించడం మన బాధ్యత. ఇటువంటి కొన్ని విషయాలను ప్రభువు మన కొరకు చేయడు. ఆయన మనకు

జ్ఞానమును అనుగ్రహిస్తాడు (మనము దాని కొరకు ఆయనను వెదికిన యెడల). అయినప్పటికీ నిర్ణయాలు తీసుకొనేది మనమే. అయితే మనము తీసుకొనే నిర్ణయాల యొక్క పర్యవసానాలను ఎదుర్కొనుటకు కూడా మనం సిద్ధంగా ఉండాలి.

దేవుని రాజ్యములోని సమస్తమూ కృప ద్వారానే ఉన్నప్పటికీ దేవుడు కొన్ని బాధ్యతలను మనపై ఉంచాడు. మనకు బోధింపబడిన సత్యాలను అనుసరించి బ్రదుకుట మన బాధ్యత.

# 4
# కాబట్టి వివేకము కలిగియుండుడి

**“ఇదిగో తోడేళ్ల మధ్యకు గొఱ్ఱెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాములవలె వివేకులును పావురమువలె నిష్కపటులునై యుండుడి”.** (మత్తయి 10:16)

గొఱ్ఱెలు–దేవుని ప్రజలు స్నేహపూర్వకమైన పరిసరాలలో లేరు ! దీని విషయమై మనల్ని హెచ్చరిస్తూ “పాములవలె వివేకులును పావురముల వలె నిష్కపటులునై యుండుడి” అని ప్రభువైన యేసు మనకు సూచించెను. “లోకము విరుద్ధమైనదిగా మరియు దుష్టమైనదిగా ఉన్నప్పటికీ మనము మాత్రము కీడుకు ప్రతికీడు చేయకూడదు. దానికి బదులు మనము మేలుచేత కీడును జయించాలి” (రోమా 12:21). క్రీస్తు యొక్క కృప మరియు సద్గుణముల యందు మనము నడచుకోవాలి. స్నేహపూర్వకము కాని లోకము మధ్యలో మనల్ని పావురముల వలె నిష్కపటముగా ఉండమని యేసు మనల్ని ఇట్టి భావముతోనే హెచ్చరించాడు. ‘పాములవలె వివేకులై యుండుడి అనే గద్దింపు’ యేసు యొక్క వేరొక దృక్పధం. మనము ఈ లోకములో బ్రదికియున్నంతకాలం మనం వివేకమును మరియు అప్రమత్తతను కలిగియుండాలి. మనము మన ఆత్మీయతను వివేకముతోను మరియు జ్ఞానముతోను మరి ప్రత్యేకముగా జీవిత వ్యవహారములకు సంబంధించిన అంశాలతోను జతపరచాలి. ఈ లోక ప్రజలు మన ఆత్మీయతను బట్టి అంతగా ప్రభావితులు అగుటలేదు. వాస్తవానికి, ఆత్మ సంబంధమైన మనస్సును మాత్రమే కలిగియున్న క్రైస్తవులను చాలామంది ప్రజలు అంగీకరింపక తిరస్కరిస్తారు మరియు వారి పట్ల నిర్లక్ష్యంగా ఉంటారు. కాబట్టి, మనము ఈ లోకంలో జయవంతంగా జీవించుటకు మరియు బ్రతుకుటకు వివేకము అవసరము.

| |
|---|
| పాములవలె వివేకులును పావురముల వలె నిష్కపటులునై యుండుడి. |

# 5

# ఆత్మీయమే అయినప్పటికీ అభ్యాసపూర్వకమైనది

మనం ఆత్మీయంగా ఉండటం ఎంత మంచిదో మరియు ఎంత ప్రాముఖ్యమైనదో అలాగే వాస్తవికముగా ఉండటం కూడా అంతే అవసరం. కేవలం ఆత్మీయముగా ఉన్నంత మాత్రాన్న ఒక వ్యక్తి ప్రభువు కొరకు ఈ భూమిపై ఎంతో సాధించి మరియు దేవుని ఉద్దేశ్యమును నెరవేర్చి సఫలీకృతుడౌతాడనే భరోసా ఏమీలేదు. అతడు ఆత్మీయతను వాస్తవిక జ్ఞానముతోను మరియు వివేకముతోను సమ్మేళనం చేయాలి. ఉదాహరణకు, నీవు క్రైస్తవుడైనంత మాత్రాన నీ దాంపత్యం జయవంతమౌతుందనే భరోసా ఏమీలేదు. ఆనందదాయకమైన గృహాన్ని కట్టుట కొరకు దాంపత్యమును మరియు కుటుంబమును కట్టే ప్రక్రియలోని వాస్తవ వ్యవహారములను అర్థం చేసుకొని వాటిని అన్వయించుకోవాలనే గ్రహింపు నీకు అవసరం. అదేవిధంగా, నీవు దశమభాగములు మరియు కానుకలు అర్పించి ఆర్థికపరమైన అభివృద్ధిని ఆశించినంత మాత్రాన్న సరికాదు. దీనితో సహా, మిగిలిన ధనాన్ని జ్ఞానపూర్వకంగా వినియోగించుటను మరియు క్రమాన్ని కలిగియుండుటను నీవు నేర్చుకొనవలసి యున్నది.

దేవుడు తన బిడ్డలను దైవిక ఆరోగ్యముతో దీవించి మరియు స్వస్థపరుస్తాడని మీరు నమ్ముతున్నారు కాబట్టి, ఆహారపు అలవాట్లలో క్రమశిక్షణ అవసరంలేదని మరియు శృతిమించిన పనితో మీ శరీరాన్ని పాడుచేయవచ్చని దీని అర్థం కాదు. తన ప్రజలు వారి శరీరములను గూర్చి జాగ్రత్త వహించుటలో దృష్టినిలపాలని దేవుడు ఆశిస్తాడు. వీటన్నింటి కంటే, దేహము దేవుని ఆలయం. మరియు దేవుడు మీ జీవితముపై ఒక పిలుపును ఉంచాడని మీరు తెలుసుకున్నారు కాబట్టి, మీరు ఇక జీవితమంతా గురి లేకుండా 'తిరిగుతూ' ఉంటూ దేవుడు మీ కొరకు యోచించినదంతా నెరవేరుతుందని తలంచమని దీని భావం కాదు. మీ జీవితం పైనున్న దేవుని పిలుపును నెరవేర్చుటకు మీరు సిద్ధపడి, శిక్షణ పొంది మరియు మిమ్మల్ని మీరు సంసిద్ధపరచుకొని దేవునితో కదలాడుతూ ఒక్కొక్క అడుగు వేయాలని దీని అర్థం.

క్రైస్తవ పరిచర్యలోనున్న వారు భూమిపై పూర్ణ ప్రభావవంతులుగా నుండుటకు కేవలం బలమైన అభిషేకమును కలిగియుంటే సరిపోదు. మన పరిచర్య ప్రయాసలన్నీ భూమిపై దేవుని కొరకు ఒక విస్ఫోటన శక్తిగా నుండుటకై వాటినెలా సక్రమంగా

నడిపించాలో, సమిష్టిగా పనిచేయించాలో మరియు కార్యనిర్వాహణ ఏలా జరిగించాలో మనము నేర్చుకోవాలి. అభిషేకమే సాతాను కాడిని నాశనముచేసి మరియు ప్రజల జీవితాల్లోని భారాన్ని తొలగిస్తుందనేది సత్యమే, అయితే కార్యాచరణ లోపం మరియు సక్రమముగా లేని నిర్వాహకత్వం అనేది అనేకులను వారికి అప్పగింపబడిన అభిషేకము యొక్క ప్రభావము అత్యధిక స్థాయిలో పనిచేయకుండా అడ్డగిస్తుంది.

కొన్నిసార్లు మనం దేవునికంటే ఎక్కువ ఆత్మీయమైన వారిగా నటిస్తుంటాం ! కొన్నిసార్లు మనకిక లోకంతో పనిలేదన్నట్లు అతి ఆత్మీయతను ప్రదర్శిస్తుంటాం! అటువంటి పరిస్థితులలో దేవుని రాజ్యము కొరకు మనల్ని వాడుకొనుట ఆయనకు సహితం కష్టతరంగా ఉంటుందని నా భావన. మన జీవితం కొరకైన దేవుని ప్రణాళికను మన క్రియలేమైనా ప్రభావితం చేసి, పర్యవసానాన్ని చూపి మరియు మార్పుకు గురిచేస్తాయా అనే అంశమును ఆలోచిస్తూ నేను కొన్ని దినాలు గడిపిన సమయం కలదు. ఇదొక ప్రాముఖ్యమైన సమయం. ఒకవైపు, దేవుడు సర్వాధికారి మరియు ఆయన ప్రణాళికలు ఓటమి చెందవని నేనెరుగుదును."నీవు సమస్త క్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలుసుకొంటిని" (యోబు 42:2). అయినను మరోవైపు, దేవుని ఉద్దేశాలు నెరవేర్చబడుటకై మనుష్యుల విధేయతను మరియు సహకారమును ఆయన కోరుచున్నట్లు మనము బైబిల్ అంతటా చూస్తాము. అనగా 'ప్రపంచ' స్థాయిలోదేవుడు మానవజాతి కొరకు ఉద్దేశించిన దానినంతటిని దేవుడు తన సర్వాధిపత్యములో నెరవేర్చ ఇష్టపడుచున్నాడు. కాని వ్యక్తిగత స్థాయిలో, మన జీవితాల కొరకైన దేవుని ఉద్దేశాలను బహిర్గతపరచుటలో మరియు నెరవేర్చుటలో మన క్రియలు ప్రభావితం చేస్తాయి. అయితే అనేకమంది క్రైస్తవులు తమ సొంత క్రియల కారణాన్ని బట్టి వారి జీవితాల పట్లనున్న దేవుని ఉన్నతమైన మరియు ఉత్తమమైన దానిని నెరవేర్చుటలో వెనుజారిపోతుండటం విచారకరం.

> మీ జీవితంపై నున్న దేవుని పిలుపును నెరవేర్చుటకు మీరు సిద్ధపడి,
> శిక్షణ పొంది మరియు మిమ్మల్ని మీరు సంసిద్ధపరచుకొని,
> దేవునితో కదలాడుతూ ఒక్కొక్క అడుగు వేయాలి.

# 6

# జ్ఞానము - మన రక్షణ కవచం

**"బలముకంటే జ్ఞానము శ్రేష్టము... యుద్ధాయుధముల కంటే జ్ఞానము శ్రేష్టము... కార్యసిద్ధికి జ్ఞానమే ప్రధానము"** (ప్రసంగి 9:16, 18; 10:10)

**"జ్ఞానము సంపాదించుకొనుటయే జ్ఞానమునకు ముఖ్యాంశము. నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్పచేసిన యెడల అది నిన్ను హెచ్చించును. దాని కౌగిలించినయెడల అది నీకు ఘనతను తెచ్చును"** (సామెత 4:7,8)

నేను ఈ అంశముపై ఆలోచిస్తూ ఉండగా, నా జీవితంలో తప్పులు చేసిన అనేక సంఘటనలు నేను జ్ఞాపకం చేసుకున్నాను. నేనొకవేళ ఇంకాస్త కష్టపడిఉంటే ఏలా ఉండేది? దానిబదులు నేను దీనిని ఎన్నుకొనియుంటే ఏలా ఉండేది? వేరొక విషయంలో కాక ఫలాన విషయంలో నా సమయాన్ని మరియు శక్తిని వినియోగించి యుంటే ఏలా ఉండేది? నాకిప్పుడు తెలిసిన ఉత్తమమైన సంగతులు, అవసరమైన సమాచారం మరియు జ్ఞానము నా వెనుకటి దినాల్లో నాకు తెలిసియుంటే పరిస్థితులు ఇంకా విభిన్నంగా ఉండేవా? నా సొంత తప్పిదాల వలన నేను సహించిన కొన్ని ఇబ్బందులను మరియు కష్టాలను దూరపరచగలగేవాడ్ని. నేను వీటిని మనస్కరించగా, నా జీవితం కొరకు ఆయన కలిగియున్న ఉన్నతమైన మరియు ఉత్తమమైన దానిని నేను కోల్పోకూడదని ప్రార్థిస్తూ పరలోకపు తండ్రికి మొఱ్ఱపెట్టాను. జ్ఞానముతో కూడిన నిర్ణయాలు తీసుకొనుట యొక్క ప్రాముఖ్యతను మరింత తీవ్రముగా పరిగణించుట ప్రారంభించాను. జ్ఞానము మన రక్షణ కవచం. మనం జ్ఞానముతో నడిచినప్పుడు మనము సురక్షితముగా నడుస్తాం. "ధర్మము నాచరించువారికి కీడేమియు సంభవింపదు; సమయము వచ్చుననియు న్యాయము జరుగుననియు జ్ఞానులు మనస్సున తెలిసికొందురు. ప్రతి సంగతిని విమర్శించు సమయమును ఏర్పడియున్నది; లేనియెడల మనుష్యులు చేయు కీడు బహు భారమగును" (ప్రసంగి 8:5,6) అని లేఖనము చెప్పుచున్నది. ప్రతి సంగతికి ఒక సరియైన సమయం మరియు సరియైన నిర్ణయం కలదు. అయితే ఏ పరిస్థితిలో ఏమి చెయ్యాలి, ఏలా చెయ్యాలి మరియు ఎప్పుడు సరియైనది చెయ్యాలి అనేది 'జ్ఞానము'కు తెలుసు.

ఆత్మ సంబంధమైన
మనస్సు
దేవుని వాక్యము చెప్పుచున్నది : "నీవు నడచు మార్గమును సరాళము చేయుము అప్పుడు నీ మార్గములన్నియు స్థిరములగును" (సామెత 4:26). వేరొక మాటలలో, ఆగి, నాదానించి మరియు మీరు తీసుకొనబోయే నిర్ణయం గూర్చి రెండు లేదా మూడు సార్లు ఆలోచించండి అని అర్థం. జ్ఞానపూర్వకమైన నిర్ణయాలు తీసుకొనుటకు, ప్రతిసారి మనమున్న పరిస్థితిని చక్కగా అర్థము చేసుకొనుటకు దానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించాలి మరియు ఆ రీతిగా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అట్టి విషయాలలో అనుభవము కలిగి మరియు ఎక్కువ శిక్షణ కలిగిన వారితో మాట్లాడి వారినుండి నేర్చుకొనుట అనేది మనకి చాలా మేలు చేస్తుంది. అందుకే లేఖనము ఇలా సెలవిస్తుంది. "జ్ఞానముగలవాడు బలవంతుడుగా నుండును. తెలివిగలవాడు శక్తివంతుడుగా నుండును. వివేకముగల నాయకుడవై యుద్ధము చేయుము. ఆలోచన చెప్పువారు అనేకులుండుట రక్షణకరము (సామె : 24:5,6). ఇతరులు మనకు సలహాలు మరియు ఆలోచనలు చెప్పనవసరం లేనంత ఆత్మీయమైన వారిగా మనలను మనము ఎంచుకొనకూడదు.

పరిచర్యలో వరములు మరియు అభిషేకము చాలా ప్రాముఖ్యమైనవి. ఏమైనను, వాటిని అత్యధిక స్థాయిలో వినియోగించుటకు మరియు వాటి ప్రభావం నిలచియుండుట కొరకు, మన వరములు మరియు అభిషేకానికి మంచి నాయకత్వపు నైపుణ్యతలను, మంచి కార్యనిర్వహణను, కష్టపడి పనిచేయుటను, క్రమశిక్షణను, నిరంతర ప్రగతిని మరియు విస్తృతమైన దైవిక జ్ఞానమును కలుపవలసిన అవశ్యకత తప్పనిసరి.

> జ్ఞానము మన రక్షణ కవచం. మనము జ్ఞానముతో నడిచినప్పుడు మనము సురక్షితముగా నడుస్తాము.

# 7
# దేవుని దయాళుత్వము

**"నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవా యందు నమ్మికయుంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము, అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును"** (సామెత 3:5,6)

అన్నింటికి మించి, మన సర్వాధికారియైన దేవుడు దయాళుడు మరియు కరుణామయుడు. ఆయన కనీసం ఒక చిన్న పిచ్చుకను కూడా మరచిపోడు. మరియు మన తలవెండ్రుకలు సహితం లెక్కింపబడ్డాయి (లూకా 12:6,7). దేవుడు తన సర్వాధిపత్యములో, తన్నుతాను మన అనుదిన జీవన వ్యవహారములలో అతీతమైన రీతిలో ప్రవేశపెట్టుకొనుచున్నాడు. ఆయనకు కావలసినదంతా కేవలం మనమాయనను గుర్తించి ఆశ్రయిస్తే మనం నడువవలసిన త్రోవను చూపిస్తానని వాగ్దానం చేసాడు. అవును, మన జీవితం యొక్క పలు వ్యవహారాలలో వివేకము మరియు తెలివి కొరకు వెదకవలసిన బాధ్యత మనపై ఉన్నది. మనమలా చేయగా, ప్రభువు వలన మన అడుగులు స్థిరపరచబడతాయి. "ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును" (కీర్తన 37:23). దేవుడు మన కొరకు నిర్ణయించిన దానిని చేరుకొనునట్లుగా మనల్ని నడిపే ప్రక్రియలో ఆయన మన జీవితంలోని సంఘటనలను క్రమపరుస్తాడు. ఈ విధానంలో, ఒకవేళ మనమింకా తప్పులు చేసి, తొట్రిల్లి పడిపోయినను మనము నశించిపోకుండా ప్రభువు మన చేయి పట్టుకొని యుంటాడు. మన జీవితాల కొరకైన దేవుని కల అంతటితో అంతమొందదు. "యెహోవా అతని చెయ్యి పట్టుకొని యున్నాడు గనుక అతడు నేలను పడినను లేవలేక యుండడు" (కీర్తన 37:24). ఆయన మనల్ని పైకి లేవనెత్తి నిలువబెట్టి తిరిగి మనల్ని ప్రయాణములో ప్రవేశపెడతాడు. దానికై ప్రభువుకు స్తోత్రం!

**"యెహోవా కొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని. ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను. నాశనకరమైన గుంటలోనుండియు జిగటగల దొంగ ఊబిలో నుండియు ఆయన నన్ను పైకెత్తెను. నా పాదములు బండమీద నిలిపి నా అడుగులు స్థిరపరచెను. తనకు స్తోత్రరూపమగు క్రొత్తగీతమును మన దేవుడు నా నోట నుంచెను. అనేకులు దాని చూచి భయభక్తులు గలిగి యెహోవా యందు నమ్మికయుంచెదరు" (కీర్తన 40:1-3)**

కీర్తనకారుడైన దావీదు, తాను "నాశనకరమైన గుంటలో" నున్నట్లు, తన పాదములు "జిగటగల మంటిలో" చిక్కుకున్నట్లు తెలుసుకున్నాడు. అతడా పరిస్థితిలో ఉండుటకు అనేక కారణాలుండవచ్చు కాని అతడు దేవుని కొరకు సహనముతో వేచియుండగా, ప్రభువు అతని మొఱ్ఱవిని ఆ గుంటనుండి బయటకు తీసి అతని అడుగులు స్థిరపరచెనని అతడు చెప్పాడు (కీర్తన 40:1-3) హల్లెలూయా ! ఇదే దేవుని యొక్క దయాళుత్వం. మనము తప్పులు చేసి నాశనకరమైన గుంటలో పడిపోయినప్పటికీ, మనల్ని పైకి లేవనెత్తి మరలా బండమీద మనల్ని నిలువబెట్టుటకు ప్రభువు సమర్థుడు. మన తప్పులు మనకు వేదన కలుగజేయవచ్చు. మనం అజ్ఞానముతో తీసుకొనే నిర్ణయాలు ఆలస్యాన్ని కలుగజేయవచ్చు, మన అపజయాలు మనల్ని దారి మళ్లించవచ్చు కాని మనము ప్రభువుపై ఆధారపడినంత కాలం, మన జీవితాల్లో ఆయన ప్రణాళికలను ఇంకా ముందుకు తీసుకు వెళ్లుటకు ఆయన మనల్ని సమర్థవంతులుగా చేస్తాడు. దేవుడు మన అపజయాల కంటే గొప్పవాడు. ఆయన మన తప్పిదముల కంటే గొప్పవాడు. మన తప్పుల నుండి పాఠాన్ని నేర్చుకొని, వివేకము సమకూర్చుకొని మరియు పరుగుపందెమును కొనసాగించిన యెడల, దేవుడు మనలను మన తుది గమ్యస్థానానికి చేరుస్తాడు. మన రోదనను నాట్యముగా మార్చువాడు దేవుడే. "నా ప్రాణము మౌనముగా నుండక నిన్ను కీర్తించునట్లు నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చియున్నావు" (కీర్తన 30:11). దేవుడు పరిస్థితులను ఘోరమైన స్థితినుండి అమోఘమైన స్థితికి మార్చగల సమర్థుడు. ఆయన మన అగమ్యగోచర పరిస్థితులను దైవిక గమ్యాలగా మార్చును. దేవుడు సమయము కంటె గొప్పవాడు. "మీరు కడుపార తిని తృప్తిపొంది మీకొరకు వింత కార్యములను జరిగించిన మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును గొంగళి పురుగులును పసరు పురుగులును చీడపురుగులును అను నా మహా సైన్యము తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల నిత్తును" (యోవేలు 2:25). మన తప్పుడు నిర్ణయాల వలన మనం కోల్పోయిన సమయాన్ని ఏలా సమకూర్చాలో ఆయనకు తెలుసు.

మనం అజ్ఞానముతో తీసుకొనే నిర్ణయాలు ఆలస్యాన్ని కలుగజేయవచ్చు, మన అపజయాలు మనల్ని దారి మళ్లించవచ్చు కాని మనము ప్రభువుపై ఆధారపడినంత కాలం, మన జీవితాల్లో ఆయన ప్రణాళికలను ఇంకా ముందుకు తీసుకు వెళ్లుటకు ఆయన మనల్ని సమర్థవంతులుగా చేస్తాడు.

# ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క ప్రచురణలు

1. మార్పు
2. పని యెడల బైబిల్ పరమైన దృష్టి విధానము
3. క్రీస్తునందు మనమెవరము ?
4. శుద్ధిచేయువాని అగ్ని
5. సమర్పణ యొక్క శక్తి
6. మీ పిలుపు విషయములో రాజీపడవద్దు
7. ఆత్మసంబంధమైన మనస్సు కలిగియుంటూ మరియు లోకసంబంధంగా వివేకముగా యుండుట

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు పట్టణానికి ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండాలని మరియు భారత దేశానికి మరియు ఇతర దేశాలకు దేవుని స్వరముగా ఉండాలనునది ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఇది మీకు మేమందిస్తున్న ఒక బహుమానం! ఇది ఉచితం!

ఈ పుస్తకాన్ని చదువుట ద్వారా మీరు ఆశీర్వదింపబడ్డారని మేము నమ్ముచున్నాము.

మీ వలె కొన్ని వేలమందికి ఈ పుస్తకాలు ఉచితముగా పంచబడ్డాయి. దేవుని వాక్యమును అనేకులతో పంచుకొనుటకు గాను, మీరు ఆర్థికంగా సహాయపడి మాతో భాగస్థులు కావలెనని ఆశించుచున్నాము. క్రమముగా మీరు ఇచ్చే ఆర్థిక సహకారము ఇతరులకు దేవుని వాక్యాన్ని అందజేయుటకు దోహదపడుతుంది. ప్రభువు మిమ్మును నడిపించిన ప్రకారము ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు అవ్వండి. మీరు మీ ఆర్థిక సహాయాన్ని చెక్కు/డిమాండు డ్రాఫ్ట్/ మనియార్డరు ద్వారా "All Peoples Church, Bangalore" పేరుతో పంపగలరు.

మీరు మాకు లెటర్ వ్రాసేటప్పుడు ఇతర ప్రచురణలను కొరకు అడుగగలరు. మీ అభిప్రాయములు, ప్రార్థన అవసరతలతో పాటు ఈ పుస్తకం మీకు ఏలా సహాయపడిందో కూడా తెలియపరచండి. ఈ క్రింది చిరునామా ద్వారా మాతో సంప్రదించగలరు :


ALL PEOPLES CHURCH,
370, 11th Cross, 2nd Block,
R.T. Nagar, Bangalore-560 032
Karnataka, INDIA.

Phone : 91-80 2354 4328
Email: contact@apcwo.org.
Website: www.apcwo.org